**బాక్సైట్‌వల్ల ఉపాధి - తూర్పుతీరానికి సమాధి**

# ‘సమత’, ‘హైదరాబాద్ ఎబ్రాజివ్స్’ తీర్పులో లొసుగులను సవరించాలి

## గిరిజనేతరుల యాజమాన్యంలోగల ప్రభుత్వరంగ సంస్థలకు - గిరిజన ప్రాంతంలో స్థానం ?

మన రాష్ట్రప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థద్వారా బాక్సైట్ ఖనిజాన్ని వెలికితీసి ప్రైవేట్ రంగంలోని జిందాల్ కంపెనీకిగాని పబ్లిక్ రంగంలోని నాల్కోకుగాని (నేషనల్ అల్యూమినియం కంపెనీ) అమ్మడానికి ప్రయత్నిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వరంగానికి చెందిన ఖనిజాభివృద్ధి సంస్థకుగాని, లేదా గిరిజనేతరులు సభ్యులుగాగల ఏ ప్రభుత్వ రంగసంస్థకుగాని మన గిరిజన ప్రాంతంలో భూములు కౌలుకు తీసుకునే అవకాశంలేదు. 1971లో ఏర్పడిన గిరిజన సహకార సంస్థ (జి.సి.సి) పాలకవర్గం దాని అనుబంధసంఘాల్లో గిరిజనులు మాత్రమే సభ్యులు. 1988లో ప్రైవేట్‌ఫారెస్ట్ చట్టానికి జివో 210 (1988) ద్వారా సవరణ తెచ్చి గిరిజనేతరులు పవర్‌ఆఫ్‌అటార్నీని పొందడం నిషేధించారు. మైన్స్ & మినరల్ డెవలప్‌మెంట్ చట్టాన్ని సవరించి గిరిజనులకే మైనింగ్‌లీజ్‌లిచ్చే ఏర్పాటుచేశారు (7-8-1991). 1999లో రంగురాళ్ళ తవ్వకం గిరిజనులకే రిజర్వ్ చేశారు. ట్రైబల్ పవర్ కార్పొరేషన్ కంపెనీ లిమిటెడ్ (2002) (ట్రిప్కో) అనే సంస్థను ఏర్పరచి గిరిజనసంస్థలే చిన్నతరహాలో జలవిద్యుత్ ఉత్పత్తి చేసే ఏర్పాటు చేశారు. ఇవన్నీ రాజ్యాంగంలో ఐదవషెడ్యూల్ కిందగల అధికారాలతోచేసిన ఏర్పాట్లు. ఇదే వరుసలోగిరిజన సహకార మైనింగ్ కార్పొరేషన్‌వంటి సంస్థ ఏర్పడవలసి ఉండగా, గిరిజనేతరులపెత్తనంలో నడిచే ఖనిజాభివృద్ధిసంస్థ, పర్యాటకకార్పొరేషన్‌వంటి సంస్థలకు, గనులు భూములు కట్టబెట్టే అవకాశం ఎలా వచ్చిందని ఎవరూ ఆలోచించడం లేదు.

## కోర్టుతీర్పుల ముందువెనుకలు - వివరాలు ~

సుప్రీంకోర్టు 1988లో 1/70 రెగ్యులేషన్ చెల్లుతుందని తీర్పు ఇచ్చింది. 25-10-1989న రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి గిరిజనేతరులకిచ్చిన మైనింగ్ లీజులను రద్దు చేయవలసిందిగా ఆదేశాలిచ్చారు.

MINUTES OF THE MEETING HELD BY THE CHIEF SECREETARY TO GOVERNMENT OF 27-10-89 AT 3.30 P.M. IN THE CHAMBERS OF CHIEF SECRETRY, ANDHRA PRADESH, HYDERABAD

So far as the mining leases licences already granted to the non-tribals is the scheduled areas are concerned, all such leases/licences should be determined with reference to the previsions of amendment Regulation (1) of 1970 and the G.O.Ms.No.971 Revenue (B) Department, dated 7-10-1969, the farmer of which prohibits the transfer of any immovable property held by a tribal or non-tribal in the scheduled areas in favour of non-tribals for the purpose of mining operations also tantamounts to the assignment of Government land so far as the spirit of G.O.Ms.No.971, Revenue (B) Department, Dated 7-10-1969 is concerned. Therefore, all such leases/licences granted in the scheduled areas to the non-tribals after 7-10-1969 is are to be revoked as they are prime facis contrary to the existing laws.

(Action: social Welfare Department Industries Department and Revenue)

అయినా గిరిజనేతరుల లీజ్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. తూర్పుగోదావరిలో గల హైద్రాబాద్ ఎబ్రాజివ్స్ వగైరా అరడజను కంపెనీలకిచ్చిన లీజులను రద్దుచేస్తూ ‘శక్తి’ వేసిన పిటీషన్‌లో హైకోర్టు 27-8-1993న తీర్పుఇచ్చింది.

## పరిశ్రమ, వాణిజ్యశాఖ ప్రతిపాదనను తిరస్కరించిన ‘గిరిజన సలహా మండలి’ (15-9-1994).

‘శక్తి’ తీర్పునుండి తమకు మినహాయింపు కోరుతూ రాష్ట్ర పరిశ్రమ, వాణిజ్యశాఖ చేసిన ప్రతిపాదనను గిరిజనసలహామండలి తిరస్కరించింది.

"The Secretary to Government, Revenue Department informed that after the recent judgment, lands in Scheduled areas cannot be leased even to public institutions like banks and agencies like T.T.D".

"The Minister for Tribal Welfare and Chairman of APTAC, informed that the tribal exploitation has increased in Bailadilla in Madhya Pradesh and in Andhra Pradesh also no benefit accrued to tribals from Bhadrachalam Paper Mills in Khammam district and Devapur Cement Factory in Adilabad district. He therefore, suggested that we have to wait for a decade or so by which time we should be able to develop tribal technical man power that can be absorbed into the proposed industries. Otherwise it will result in influx of non-tribals and displacement of local tribals as happened elsewhere in the country.

All the members present have unanimously resolved to advice the Government not to amend the L.T.R".

## ప్రభుత్వరంగ సంస్థల ఆస్తుల స్వాధీనానికై ప్రయత్నం ~

గిరిజనేతరులు పాలకవర్గంలోగల అటవీఅభివృద్ధిసంస్థ పెంచిన జీడితోటలను స్వాధీనం చేసుకోవలసిందిగా గిరిజన సంక్షేమ కమీషనర్ ఖమ్మం కలెక్టర్‌ను ఆదేశించారు.

Commissioner, Tribal Welfare. "The A.P. Forest Development Corporation Limited which is an undertaking of Government of Andhra Pradesh also constitutes a 'person' since the A.P. Forest Development Corporation Limited, is not expressly exempted from the operation of A.P. Scheduled Areas Land Transfer Regulation, 1959 the provisions of Regulation 1 of 1959 will also apply to the operations of A.P". Roc.No.1186/94/TRI/Rly.dt.19-5-1994.

## విశాఖలో మైనింగ్‌లీజులు ~

'సమత' విశాఖ జిల్లాలో మైనింగ్ లీజులరద్దు కోరుతూ వేసిన కేసును . 28-4-1995న హైకోర్టు కొట్టివేసింది. తూర్పుగోదావరిలో ఓడిపోయిన కంపెనీలు, విశాఖలో ఓడిన 'సమత' సుప్రీంకోర్టుకెళ్ళారు. హైకోర్టులో ఓడిన 'సమత', 'హైద్రాబాద్ ఎబ్రాజివ్స్' సుప్రీం కోర్టులో వాదులు (పిటీషనర్) గెలిచిన 'శక్తి' ప్రతివాది (రెస్పాండెంట్).

**(1997) 8 Supreme Court Cases 191**

**(BEFORE K. RAMASWAMY, S. SAGHIR AHMAD AND G.B. PATTANAIK, JJ.)**

**Civil Appeals No.s 4601-02 of 1997**

SAMATHA* Appellant

*Versus*

State of A.P. and others Respondents

*With*

**Civil Appeal NO. 4603 of 1997**

Hyderabad Abrasives & Minerals (P) Ltd.**
represented by its Managing Director Appellant

*Versus*

State of A.P. and Others Respondents

Civil Appeals No.s 4601-02 of 1997* with No. 4603 of 1997** decided on July11, 1997

* *From the Judgement and Order dated 28-04-1995 of the Andhra Pradesh High Court in W.P. S.No.s 9513 of 1993 and 7725 of 1994*

** *From the Judgement and Order dated 27-08-1993 of the Andhra Pradesh High Court in W.P.No. 3734 of 1993*

132. The appeals of Samatha are accordingly allowed. The judgement of the High Court stands set aside and directions are issued accordingly.

133. The appeal of Hyderabad Abrasives and Minerals (P) Ltd. stands dismissed since their license has already expired by efflux of time and grant of renewal is prohibited under F.C. Act and Section 11(5) of the Mining Act.

సుప్రీంకోర్టు తన తీర్పులో 3,7,237 పేరాలలో 'శక్తి' తీర్పుగూర్చి చర్చించింది.

Para - 3: In the appeal arising from SLP © No. 21457 of 1993 filed by Hyderabad Abrasives and Minerals, another Division Bench, earlier had taken diametrically the opposite view and held that mining leases are illegal. The word 'person' used in Section 3 of the Regulation includes Government. Any lease to the non-tribals even of government land situated in a Scheduled Area is in violation of Section 3 and so is void. Equally, it held that a mining lease in a forest area for non-forest purpose or renewal thereof, without prior approval of the Central government, is in violation of Section 2 of the FC Act. Accordingly, the Division Bench directed the Government to prohibit mining operations in Scheduled Area except that the mines stacked on the surface be permitted to be removed after obtaining proper permits. This decision, though earlier in point of time, was not brought to the notice of the latter Bench mentioned above.



Para 7: M/s. SAKTI, the voluntary organisation filed the writ petition in the High Court questioning the power of the Government to grant mining leases in violation of Section 3 of the Regulation and the FC act. The lease expired in 1994. The Division Bench held that by operation of the prohibition contained in Section 3 of the Regulation and Section 2 of the FC Act. The appellant is not entitled to mining operations.

Para 237: **This appeal by special leave is directed against the judgment of the Andhra Pradesh High Court dated 27-8-1993 in SAKTI vs State of A.P.** The present appellant was Respondent 6 before the High Court. SAKTI, a voluntary social organisation for the upliftment of tribals in East Godavari district filed the writ petition in the Andhra Pradesh High Court praying therein that the mining activities which are carried on by Respondents 6 to 10 in the said writ petition should be immediately stopped as the grant of mining leases in their favour is in contravention of Section 3 of the Andhra Pradesh Scheduled Areas Land Transfer Regulation, 1959.

సమత కేసులో ఒక ప్రతివాది ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధిసంస్థగూర్చి ప్రస్తావిస్తూ - 'ప్రభుత్వరంగసంస్థలకు గిరిజన ప్రాంతంలో భూములుండవచ్చు' అని పేర్కొన్నది.

116. It is seen that in one case, the transfer was claimed to have been made in favour of the state instrumentalities, i.e.s A.P.S.M.D. Corporation Ltd. It has already been held that transfer of the Government land in favour of its instrumentalities, in the eye of law, is not a transfer but one of entrustment of its property for public purpose. Since, admittedly, a public corporation acts in public interest and not for private gain, such transfer stands excluded from the prohibition under para 5 (2) (b) of the Fifth Schedule and Section 3 (1) (a) of the Regulation.

ఈ వ్యాఖ్యానం ఖనిజాభివృద్ధిసంస్థకేకాదు అన్ని ప్రభుత్వరంగ సంస్థల కార్యకలాపాలకు గేట్లు తెరిచింది. ఈ తీర్పు గిరిజన సలహామండలి తీర్మానాన్ని, ప్రభుత్వసంస్థల ఆస్తుల స్వాధీనానికి గిరిజన సంక్షేమశాఖ ప్రయత్నాలను దెబ్బతీసింది. ఈ తీర్పువల్ల నిజానికి చావుతప్పి కన్ను లొట్టపోయింది.

"In scheduled area, Government can transfer land for public purpose. Samatha vs. State of Andhra Pradesh, AIR 1997 SC 3297."

-Andhra Pradesh Forest Laws, Page No. 387, 2nd Edition 2000-2001, Asia Law House - A. Kishan

## ప్రచారపర్వం - భంగపాట్లు ~

ఈ 1997 సుప్రీంకోర్టు తీర్పు ఒక మంత్రదండంగా, అపూర్వవిజయంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారంచూసి పొరబడి ఈ తీర్పును ఉదహరిస్తూ వేసిన కేసులను కోర్టులు కొట్టివేసాయని మనం గుర్తించాలి (బాల్కోకేసు (సుప్రీంకోర్టు), హైకోర్టులో ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ చందా లింగయ్య, అదిలాబాద్ గిరిజనులు సింగరేణికాలరీస్‌మీద వేసిన కేసులు). సూరంపాలెం రిజర్వాయర్‌కు కావలసిన గ్రానైట్ తవ్వకాన్ని ఒక గిరిజనేతర కాంట్రాక్టరుకు అప్పగించడాన్ని, ప్రభుత్వ ప్రయోజనంకోసం తీసుకున్నచర్యగాఈ తీర్పును ఉదహరిస్తూ తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ సమర్థించుకున్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన మినహాయింపు 1/70కి అనుగుణమా ! కాదా !! ఈ విషయం తగిన సమయంలో సవాలుచేయకతప్పదు.

## నిర్వాసితుల పునరావాసానికి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మన రాష్ట్రానికి వర్తిస్తాయా ? ~

సుప్రీంకోర్టుముందు ఇతర రాష్ట్రాలవారెవరూ పిటీషనర్లుకారు. అయినా, ఆయా రాష్ట్రాలలో ప్రైవేట్ కంపెనీలకు లీజ్ ఇవ్వదలచుకుంటే పునరావాస చర్యలు చేపట్టవలసిన విధానాన్ని కూడా కోర్టు నిర్దేశించింది.

Para 112: In the absence of any total prohibition, undoubtedly Article 298 empowers the Governor being the head of the Executive to Sanction transfer of its lands. Since the Executive is enjoined to protect social, economic and educational interest of the tribals and when the State leases out the land in the Scheduled Areas to the non-tribals for exploitation of mineral resources , it transmits the correlative above constitutional duties and obligation to those who undertake to exploit the natural resources should also improve social, economic and educational empowerment of the tribals. As a part of the administration of the project, the licenses or lessee should incur the expenditure for.

ఈ నిర్దేశాలు చట్టరూపంలోగాని లేదా కంపెనీ లీజ్ షరతులలోగాని పేర్కొంటేతప్ప అమలుకావు అని ఈ ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి పేరా 226లో వ్యాఖ్యానించారు.

226. It is in this context Brother Ramaswamy, J. has made some observations at Paras 112 and 113 of the judgement which have my general concurrence but the said objective has to be achieved by appropriate legislation making it compulsory for the lessees within the tribal area to spend a portion of the income arising out of the mining business for the general upliftment of the living conditions of the tribal people. This should be in addition to the royalty and other cess under different



legislation. The State may also consider the question of incorporating some provisions in the leases itself for achieving the aforesaid objectives.

పునరావాసం గూర్చిన ఈ ఆదేశాల ప్రకారం ఒరిస్సా ప్రభుత్వం కొన్ని విధివిధానాలను రూపొందించింది. ప్రభుత్వసంస్థలే ఆంధ్రప్రదేశ్ గిరిజనప్రాంతంలో ఖనిజాలతవ్వకం చేపడతాయి కాబట్టి పునరావాసం గూర్చి వేరే విధివిధానాలు రూపొందించడం అవసరంలేదని రాష్ట్రప్రభుత్వం అభిప్రాయం కావచ్చు. అందువల్లనే అదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతంలోని తిర్యాని మండలంలో సింగరేణి కాలరీస్ కోసం 2001లో భూమిసేకరించినపుడు ప్రభుత్వం 1990లో జారీచేసిన జీ.ఒ. 64 ప్రకారం పునరావాసం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పేర్కొన్న పునరావాసాన్ని, కేంద్రప్రభుత్వం జాతీయ పునరావాస పథకాన్ని (2004)ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా వర్తింపచేయవలసిందిగా కోరుతూ 'శక్తి' 2004 హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.

## తీర్పులో లొసుగులను అధిగమించడానికి ప్రయత్నాలు ~

తీర్పులోని లొసుగులను గుర్తించిన 'శక్తి' వాటిని సవరించే/అధిగమించే అవకాశంకోసం ప్రయత్నంచేస్తుంది. అటవీ అభివృద్ధి సంస్థ ఖమ్మం జిల్లా అశ్వారావుపేటమండలంలో పెంచిన 1600 ఎకరాల జీడితోటను శక్తి ఆధ్వర్యంలో గిరిజనులు ఆక్రమించారు. దీన్ని ప్రభుత్వం వారికి పంచిపెట్టింది.

Environment Forests Science and Technology (EFS&T) Department, G.O.Rt. No. 523, dated 1-12-1999, APFDC Limited - Sale of Cashew usufruct by A.P. Forest Development Corporation Limited - Formation of Co-operative of Tribals for sale of Cashew usufruct at Naramvarigudem Cashew Plantations in Khammam District - Orders - Issued. సింగరేణి కాలరీస్ నిర్వాసితుల పునరావాసంకోసం ప్రయత్నంచేస్తుంది.

## కొనసాగుతున్న ఐదవ షెడ్యూలు నిబంధనల ఉల్లంఘన ~

కొత్త శిక్షాస్మృతిని గిరిజన ప్రాంతంలో ప్రవేశపెట్టేప్పుడుకూడా గిరిజన శాసనమండలిని సంప్రదించవలసిన అవసరాన్ని సుప్రీంకోర్టు గమనించలేదు. అప్పుడు శాసనసభ రద్దుఅయిఉంది గనక 'మండలి'ని సంప్రదించే వీలులేదని ప్రభుత్వం చెప్పుకుంది.

సివిల్ ప్రొసీజర్‌కోడ్‌నుకూడాగిరిజన ప్రాంతంలో ప్రవేశపెట్టాలని హైకోర్టులో పిటీషన్ వేశారు. కాని ఈ సారి ప్రభుత్వం, 'శక్తి'చేసిన ప్రస్తావనలను హైకోర్టు అంగీకరించింది. గిరిజన శాసనసభ్యులమండలిని సంప్రదించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కేసును ముగించింది.

**తక్షణ కర్తవ్యం ~**

గిరిజన ప్రాంతంలోని రెగ్యులేషన్లలో ఏ మార్పులు చేయాలన్నా 'గిరిజన సలహా (శాసనసభ్యుల) మండలి' అనుమతి కావాలి. ఇప్పుడైనా మండలి తన హక్కును ఉపయోగించుకొని 'ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధిసంస్థ' వంటి **గిరిజనేతర యాజమాన్యంలోగల సంస్థలు గిరిజన ప్రాంతంలో భూమి కలిగి ఉండడాన్ని రద్దుచేయవలసిందిగా గవర్నర్‌నుకోరుతూ 'గిరిజన సలహా మండలి' తీర్మానించాలి.**

1997 సుప్రీంకోర్టుతీర్పులో పునరావాసం, గిరిజనేతరులకు లీజ్ ఇచ్చే అవకాశం గల ఇతర రాష్ట్రాలకు మాత్రమే వర్తిస్తుంది. ఆ పునరావాసం మన రాష్ట్రంలో **ప్రభుత్వ సంస్థలకు లీజ్ ఇచ్చినపుడుకూడా పాటించాలి అని గిరిజన సలహామండలి తీర్మానం చేయాలి.** ఈ విషయమై ప్రభుత్వంకూడా నిర్ణయంతీసుకోవచ్చు.

అసలు మైనింగ్ వద్దు అనుకుంటే మంచిదే; ఆదిశగా ప్రయత్నంచేద్దాం. కాని సుప్రీంకోర్టుతీర్పులో ఈలొసుగులు సవరించుకోవడం ఇంకా ఆలస్యంచేయరాదు.

***"సాధించినదానికి సంతృప్తిని చెంది- అదే విజయమనుకొనుటే పొరబాటోయ్"***



హైద్రాబాద్ ఎబ్రాజివ్స్, మారేడుమిల్లి, తూర్పుగోదావరి.



## ఏజన్సీ ప్రాంతంలో నిర్వాసితులకు లాభాల్లో వాటా - ప్రాంతం అభివృద్ధి మొత్తం బాధ్యత పరిశ్రమలదే

మన రాష్ట్రంలో గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు మైనింగ్‌లీజులు ఇవ్వరాదు

1977 సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గనులవల్ల నిర్వాసితులైన గిరిజనులకు పునరావాసం

బాధ్యతగల అధికారులు:-

గనుల తవ్వకానికి అనుమతిచ్చేందుకు ప్రధానమంత్రి, గ్రామీణాభివృద్ధిశాఖ, పర్యావరణశాఖల మంత్రులతో ఒక ఉపసంఘం ఏర్పరచాలి.

1. కంపెనీ లాభాలలో 20% ప్రాజెక్టులవల్ల నష్టపోయే ప్రాంతం అభివృద్ధికి శాశ్వత నిధిగా ఏర్పరచాలి. నిర్వాసితులైన గిరిజనులకు కంపెనీలో 20% వాటా ఇవ్వాలి.

2. కంపెనీ తన ఖర్చులో భాగంగా - నష్టపోయే ప్రాంతంలో అడవులు పెంచడం, పర్యావరణం కాపాడడం. రవాణా సమాచార సౌకర్యాలకోసం.

3. అక్కడి గిరిజనులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం - ఉపాధి అవకాశాలను పెంచే చదువునేర్పే పాఠశాలలు, సాంకేతిక శిక్షణ సంస్థలు, వారి అర్హతలకు అనుగుణంగా తమ కంపెనీ / ప్రాజెక్టులలో ఉద్యోగం - కంపెనీ ఆసుపత్రులలో వైద్య సౌకర్యం - ఆరోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ - నిర్వాసితులకు ఒకే చోట ఇండ్లు నిర్మించడం - ఆ ఖర్చంతా ప్రాజెక్టు ఖర్చులో భాగంకావాలి. పునరావాసం అంతా పంచాయితీరాజ్ చట్టం ప్రకారం జరగాలి. భూసేకరణకు గ్రామసభను సంప్రదించడం తప్పనిసరి. అధికారులు అన్ని వివరాలు గ్రామసభకు సమర్పించాలి.

ఈ మేరకు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఆ రాష్ట్రంలో గిరిజనులకు ప్రాజెక్టులలో 5% షేర్లు, భూమి స్వాధీనంచేసుకున్న ప్రాంతం చుట్టూ 50 కి.మీ.లవరకు అభివృద్ధికి కంపెనీ తన బడ్జెట్‌లో 15% ఖర్చుపెట్టాలి. వచ్చిన లాభాల్లో 5% విద్యుత్, రవాణా, వైద్య నీటిపారుదల వ్యవసాయం అభివృద్ధికి కేటాయించి ఆ ప్రాంతం అభివృద్ధిచేయాలి అని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

మన రాష్ట్ర ప్రభుత్వంకూడా ఉత్తర్వులివ్వలసి ఉన్నది. సింగరేణి కాలరీస్‌లో సుప్రీంకోర్టు తీర్పు అమలుకోసం మన హైకోర్టులో కేసు నడుస్తున్నది.

ప్రచురణ: **శక్తి**, 305, మొదటి బ్లాక్, జనప్రియ అబోడ్స్, గాంధీనగర్, హైద్రాబాద్ - 80. ఫోన్: 040-55614787

ప్రచురణ చందా: **రూ. 2/-**